క్లుప్తంగా

న్యాయవాదులకు నిరంతర ప్రాక్టీస్ అవసరం



మాట్లాడుతున్న అనిల్‌కుమార్

రామగిరి(నల్లగొండ): నిరంతర ప్రాక్టీస్‌తోనే న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం సాధిస్తారని హైకోర్టు సీనియర్ న్యాయవాది, రిటైర్డ్ అడిషన్ జడ్జి జి.అనిల్‌కుమార్ అన్నారు. శనివారం నల్లగొండలోని జిల్లా కోర్టులో జూనియర్ న్యాయవాదులకు నిర్వహించిన అడ్వకసీ స్కిల్స్‌పై నిర్వహించిన వర్క్‌షాపునకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి రఘుపతి, న్యాయవాదులు పాల్గొన్నారు.

డెయిరీని ఏర్పాటు చేయాలి

కట్టంగూర్: మండల కేంద్రంలో విజయ డెయిరీని (బ్రాంచ్ మిల్క్ సెంటర్) ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ నల్లగొండ చైర్మన్ సోమ భరత్‌కుమార్‌కు శనివారం నల్లగొండలో కట్టంగూర్ మండల పాడి రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రైవేట్ బ్రాంచి మిల్క్ సెంటర్ ఉండడంతో తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర చెరుకు శ్రీనివాస్, పాడి రైతులు సీహెచ్ యాదగిరి, గణేష్, నాగరాజు ఉన్నారు.

104 సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి



ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

నల్లగొండ టౌన్: వైద్య ఆరోగ్యశాఖలో 104 వాహనాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 104 ఉద్యోగులు చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దండెపల్లి సత్తయ్య, 104 కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు శ్రవణ్‌కుమార్, మజీద్ అలీ, శివచరణ్, స్వప్న, వెంకటయ్య, సునీత, కళ్యాణి, లావణ్య, వెంకన్న పాల్గొన్నారు.

నేడు దర్వేశిపురం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



ఆలయ చైర్మన్ నర్సింహారెడ్డి

కనగల్: భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఆలయం వద్ద జరగనుంది. ఆలయ నూతన చైర్మన్‌గా దర్వేశిపురం గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీళ్లబావి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లుబెల్లి నర్సింహారెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరు కానున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హామీలు అమలు చేయాలి

మునుగోడు/మర్రిగూడ: గత మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరుతూ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మునుగోడులో ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్.నరేష్‌కు, మర్రిగూడలో డీటీ తారకరామన్‌కు వినతి పత్రా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మునుగోడులో యువజన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాలకూరి మహేష్ గౌడ్, నక్క వెంకన్న, రాము, మర్రిగూడలో యువజన కాంగ్రెస్ మర్రిగూడ మండల అధ్యక్షుడు బేత వెంకటేష్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట నిరసన



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

రామగిరి(నల్లగొండ): వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందడం లేదని తిప్పర్తి సబ్‌స్టేషన్ ఎదుట శనివారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యుత్ సక్రమంగా అందకపోవడం వల్ల పొలాలు ఎండిపోతున్నాయని వాపోయారు. అనంతరం సబ్‌స్టేషన్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, బద్దం సుధీర పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు బత్తిని మట్టయ్యగౌడ్, పల్లె ఎల్లయ్య, సర్పంచ్ దొంతినేని నాగేశ్వరరావు, పల్లపు వెంకన్న, వనపర్తి శ్రీరాములు, కొమ్ము వెంకన్న యాదవ్, ఎస్‌కె.అలీ, ఏపూరి ఆనంద్, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్.. చిరస్మరణీయుడు



మునుగోడులో నివాళులర్పిస్తున్న పున్న కైలాస్ నేత, నాయకులు



నకిరేకల్: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దైద రవీందర్

- మహానేత సేవలను కొనియాడిన కాంగ్రెస్, వైఎస్సార్ టీపీ నేతలు
- పలు చోట్ల వైఎస్ వర్ధంతి

మునుగోడు: ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి దివగంత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కై లాస్ నేత కొనియాడారు. శనివారం మునుగోడులోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కలిపి వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ప్రతి పేద కుటుంబానికి చెందిన విద్యార్థులు ఇంజనీర్లు, డాక్టర్లుగా మారారన్నారు. ఆరోగ్యశ్రీ పథకంతో ఎంతో మందికి ప్రాణభిక్ష పెట్టారని, అలాంటి నాయకుడు మన నుండి దూరం కావడం తీరని లోటన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి.. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, మేకల మల్లయ్య, బొల్లం వెంకన్న, ఆరేళ్ల సైదులు, కాటం వెంకన్న, మారగోని వెంకన్నగౌడ్, బోయపర్తి లింగయ్య, జిట్టగోని మల్లేష్, చింతల నవీన్, ఏనుగు శేఖర్, సత్యనారయణ, యాదయ్య, ఆరోగ్యం, ప్రవీణ్, గుంటి వెంకన్న పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగతం ముఖ్యమంత్రి వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ కార్యదర్శి దైద రవీందర్ కొనియాడారు. నకిరేకల్‌లో శనివారం దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 14 వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి దైద రవీందర్ పూలమాల వేసి నివాళుర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసఫ్, చెనగాని నాగరాజు, వరికుప్పల ప్రభు, పల్లపు ముత్యాలు, సంపంగి సురేష్, వర్షం మల్లేష్, కొడిదల ఎల్లేష్, రేపని బన్నీ, పవన్, వంటిపాక జానీ, ఆలకుంట్ల రవీందర్, ప్రసాద్, జావిద్, ప్రభు, సాయి, నవీన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతిని శనివారం మర్రిగూడలో బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బేత వెంకటేష్‌యాదవ్, వెన్నమనేని సుధాకర్‌రావు, మాదగోని కృష్ణయ్య, సిరిపంగి శ్రీనివాస్, కారింగు దేవేందర్, మలిగిరెడ్డి నర్సిరెడ్డి, భిక్షం, రాజునాయక్, రాజు, యాదయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మర్రిగూడ చౌరస్తా వద్ద ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వీసం సుందర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో రమావత్ అశోక్‌నాయక్, యాదమ్మ, బండి హనుమంతు, భీమనగాని యాదయ్య, లక్ష్మణ్‌నాయక్, ఇబ్రహీం, వెంకటేష్, కృష్ణయ్య, జంగయ్య పాల్గొన్నారు.

చర్లపల్లిలో..

నల్లగొండ టూటౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లిలో గల ఆయన విగ్రహానికి వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పర్వతం వేణు, విజయ్‌కుమార్, శివ, శ్రీను, రజనీకాంత్ పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో..

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలం సిలార్ మియాగూడెంలో శనివారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, తండు సైదులుగౌడ్, రమేష్, వనపర్తి వెంకన్న, సోమరాజు పాల్గొన్నారు.



తిప్పర్తి మండలం సిలార్‌మియాగూడెంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎంపీ కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి

నల్లగొండ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని శనివారం నల్లగొండలోని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో కత్తుల కోటి, గాదరి రవి, మామిడి కార్తీక్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, పాదం అనిల్, చింతపల్లి గోపాల్, నాగేశ్వర్‌రావు, గాలి నాగరాజు, బిలాల్ లతీఫ్ పాల్గొన్నారు.



చర్లపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ టీపీ నేతలు



మర్రిగూడ చౌరస్తా వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మర్రిగూడ : బస్టాండ్ వద్ద వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

మర్రిగూడ: మండల కేంద్రంలో శ్రీమడివాల వాసుదేవుడు సీతాలమ్మ ఈదమ్మ ఆలయంలో చేపట్టిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గణపతిపూజ, పుణ్యహవాచనం, ధ్వజారోహణం, అంకురార్పణ, నవగ్రహ ఆరాధన, జలాదివాసం, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లోక వెంకటశర్మ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా 3న అన్నదానం, 4న ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, 5న బోనాలు, చివరి రోజైన 6వ తేదీన తొట్టెల కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. తొలి రోజు పూజా కార్యక్రమాల్లో రజకసంఘం ఆలయ కమిటీ అధ్యక్షుడు పగడాల అంజయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు కొలుకులపల్లి యాదయ్య, పగడాల లింగయ్య, పగడాల రఘు, వెంకటయ్య, పూజారి లోకసాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న పూజారులు, రజక సంఘం నాయకులు

అర్హులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

చండూరు/నాంపల్లి: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని మునుగోడు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు అన్నారు. ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం ఆయన చండూరు, నాంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బూత్‌లను పరిశీలించి మాట్లాడారు. అక్టోబర్ 01 వరకు ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులంతా ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్లు రవీందర్‌రెడ్డి, జి.దేవాసింగ్, డీటీ దీపక్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.



ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఈఆర్‌ఓ దామోదర్‌రావు

దివ్యాంగులకు 'స్లాట్' కష్టాలు

దివ్యాంగులు ఆసరా పెన్షన్లు పొందాలంటే తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ అవసరం. అయితే ఆ సర్టిఫికెట్ పొందేందుకు ప్రభుత్వం ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మీసేవ కేంద్రాల ద్వారా స్లాట్ బుక్ చేసుకొని వైద్యుల వద్ద పరీక్షించుకునే అవకాశం కల్పిస్తుంది. ఈ క్రమంలో శనివారం నల్లగొండ, మునుగోడులో స్లాట్ బుకింగ్‌కు 5 నుంచి పది నిమిషాల సమయం మాత్రమే ఇచ్చారు. అయితే ఒక్కొక్క మీసేవ కేంద్రం వద్ద 50 నుంచి 100 మందికిపైగా ఉంటే కేవలం నలుగురైదుగురుకే స్లాట్ బుక్ అయ్యింది. మిగతా వారు నిరాశతో వెనుదిరిగి వెళ్లారు. ఈ నేపథ్యంలో మీ సేవ కేంద్రాల వద్ద రోజంతా పడిగాపులు కాయాల్సి వచ్చిందని పలువురు వాపోయారు. స్లాట్ బుకింగ్‌కు మరి కొంత సమయం ఇవ్వాలని కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నల్లగొండ/మునుగోడు



నల్లగొండలోని మీసేవ వద్ద స్లాట్ బుకింగ్ కోసం గుమిగూడిన దివ్యాంగులు



రామగిరిలోని మీసేవ సెంటర్ వద్ద పడిగాపులు కాస్తున్న దివ్యాంగులు



మునుగోడులో మీసేవ కేంద్రం వద్ద స్లాట్ బుకింగ్ కోసం నిరీక్షణ

బెదిరింపులతో ఏఎన్‌ఎంల ఉద్యమాన్ని ఆపలేరు

నల్లగొండ అగ్రికల్చర్ : షోకాజ్ నోటీసులు ఇస్తామని బెదిరిస్తూ రెండో ఏఎన్‌ఎంలు చేస్తున్న ఉద్యమాన్ని ప్రభుత్వం ఆపలేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ కలెక్టరేట్ ఎదుట 18వ రోజైన శనివారం రెండో ఏఎన్‌ఎంల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో పోతె రత్నకుమారి, నర్సమ్మ, సరిత, మాధురి, నాగమణి, సుప్రియ, సరళ, ధనలక్ష్మి, కరుణ, ప్రసన్న, అనిత, విద్యావతి, నాగశ్రీ, భాగ్యమ్మ, పార్వతి, రుక్సానా, ఇందిర, సుజాత, మమత, స్వప్న, సుమలత, కౌసల్య, నూర్జహాన్, సైదమ్మ, కృప, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలకు రూ.1.20కోట్లు మంజూరు

నాంపల్లి: మండలంలోని తుంగపహాడ్, గానుగుపల్లి, సుకిశాల, రేఖ్యతండా, తిరుమలగిరి, నేవిళ్లగూడెం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుంచి రూ.1.20కోట్లు మంజూరయ్యాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పంపిన ప్రతిపాదనలతో జిల్లా కలెక్టర్ ఒక్కో గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

చిట్యాల: సినీనటుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొలుగూరి నాగరాజు, జిట్ట శేఖర్, ఏర్పుల నరేష్, ఉలికి ఉశిరాం, చిత్రగంటి నవీన్, జిట్ట శ్రీకాంత్, రవి, బోయ శశి పాల్గొన్నారు.

పథకాలను ప్రజలకు వివరించాలి

నకిరేకల్: రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషిచేయాలని నకిరేకల్ జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు రాచకొండ సునీల్, రాచకొండ వెంకన్న, దైద పరమేశం, ఏర్పుల సైకిలాబ్, చిట్టిపాక సైదులు, అబ్బగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

ప్రజలంతా కేసీఆర్‌కు అండగా ఉండాలి

కనగల్: పల్లెల్లో చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని తేలకంటిగూడెం గ్రామంలో రూ.85లక్షల వ్యయంతో పీహెచ్‌సీ సబ్ సెంటర్, గ్రామపంచాయతీ భవనం, సీసీ రోడ్లు, డ్రెయినేజి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో వెనుక బడిన పల్లెలను నేడు కేసీఆర్ పాలనలో అభివృద్ధిపథంలో ముందుకెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీం పాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, కడారి కష్ణయ్య, ఎర్రమాద వెంకట్‌రెడ్డి చనగాని యాదగిరి, హెల్త్ డీఈ లాల్, ఏఈ నీరుడు జితేందర్‌రెడ్డి, సర్పంచ్ బొగరి రాంబాబు,ఎంపీటీసీ నామ కౌసల్యానాగేష్, మాజీ సర్పంచ్ బైరగోని వెంకన్న, పీహెచ్‌సీ డాక్టర్ వరుదిని, గుత్తేదారు మధుసూదన్‌రెడ్డి, బుర్రి శ్రీమాన్‌కుమార్ పాల్గొన్నారు.



తేలకంటిగూడెంలో సబ్‌సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం



మునుగోడు : సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీబీకేలు, ప్రజాప్రతినిధులు

మునుగోడు: సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. గత కొంత కాలంగా ఐకేపీలో పనిచేస్తున్న వీబీకేల వేతనాలు రూ.5వేల నుంచి రూ. 8వేలు పెంచడాన్ని హర్షిస్తూ వీబీకేల ఆధ్వర్యంలో మునుగోడులోని అంబేడ్కర్ విగ్రహం చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వీబీకేల సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

24 మందికి గొర్రెలు పంపిణీ..

మునుగోడుకు చెందిన 24 మంది గొల్లకుర్మలకు మంజూరైన గొర్రెలను శనివారం స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎంపీపీ కర్నాటి స్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు బీసం మల్లేష్, బండారి పాండరి, ఈద శరత్‌బాబు, కొమ్ము యాదయ్య, ఎల్లయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మీనయ్య మృతికి ఎమ్మెల్యే సంతాపం

కేతేపల్లి: మండలంలోని తుంగతుర్తి గ్రామంలో శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు లకపాక మీనయ్య మృతదేహాన్ని శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టీపీసీసీ నేత దైద రవీందర్, టీపీసీసీ కార్యదర్శి కొండేటి మల్లయ్య వేర్వేరుగా సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కొండ సైదులు, అలుగుబెల్లి సంజీవరెడ్డి, జటంగి వెంరకటనర్సయ్యయాదవ్, నకిరేకంటి మంగమ్మ, లకపాక వెంకన్న, బయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీస్ అందజేత

చిట్యాల: ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని చిట్యాల మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎ.వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 6 నుంచి 10వ తేది వరకు శాంతియుతంగా సమ్మె చేయనున్నట్లు తెలుపుతూ శనివారం మున్సిపల్ కమీషనర్‌కు నోటీసును అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 11 నుంచి విధులను బహిష్కరించనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో పి.కృష్ణయ్య, ఎస్.శ్రీశైలం, అండాలు, యమున, చాముండేశ్వరి, అలివేలు, శ్రీను, భిక్షం, అనిల్‌కుమార్, బాకి అండాలు యు.పద్మ, సాయిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణారెడ్డి

మునుగోడు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెలమల్ల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీ మండల నాయకుడు కందుల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు నచ్చకపోవడంతో ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కందుల సూర్య ప్రకాష్, ఏపూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'నా మట్టి.. నా దేశం'

నకిరేకల్: స్వాతంత్ర్య సమరయోధులు, వీర జవాన్లు, సైనిక దళాల్లో పనిచేస్తున్న వారి ఇళ్లలో నుంచి మట్టి సేకరణకు బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నామట్టి.. నాదేశం కార్యక్రమం శనివారం నకిరేకల్ మండల చందుపట్ల, నకిరేకల్‌లో కొనసాగింది. బీజేపీ మండల, పట్టణ కమిటీల అధ్యక్షులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, పల్స శ్రీనుగౌడ్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ వరకు ప్రతి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధులు, సైనిక దళాల్లో పనిచేసిన వారి కుటుంబాల నుంచి మట్టిని సేకరించి ఢిల్లీలో అమరవీరుల స్మారక చిహ్నంగా నిర్మించే అమృత్ వాటిక కోసం పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డాకయ్య, తాటికొండ రామ్మూర్తి, బుడిగె సైదులు, శేఖర్, ఉప్పల నాగరాజు, మేడిపల్లి శివ, నిమ్మ ఉమ, కృష్ణ, వెంకన్న, సుగుణమ్మ, లింగయ్య, అజయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నకిరేకల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి జ్యోతిష్ పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో శనివారం నిర్వహించిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు కీలకంగా వ్యవహరించడం వల్లే అక్కడ అధికారంలోకి రాగలిగామని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో తెలంగాణలోనూ ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా యూత్ డిక్లరేషన్ ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్, టీపీసీసీ నేత దైద రవీందర్, నలగాటి ప్రసన్నరాజ్, యూత్ కాంగ్రెస్ నేతలు ముక్కాముల శేఖర్, నకికంటి శ్రీను, గునగంటి రాజు, కొత్తపల్లి సైదులు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



డిక్లరేషన్ పోస్టర్ విడుదల చేస్తున్న నేతలు

పలువురికి నాయకుల ఆర్థిక చేయూత

శాలిగౌరారం: మండల శివారులో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని పావురాలగూడేనికి చెందిన కడారి సందీప్‌ను శనివారం టీపీసీసీసి అధికార ప్రతినిధి చామల కిరణ్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. సందీప్ వైద్య ఖర్చుల కోసం రూ.50 వేలు ఆర్థికసాయం అందించారు.

చండూరు: మండలంంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కురుపాటి గణేష్ తల్లి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి శనివారం బాధితురాలిని కలిసి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నల్లగొండ రూరల్: బ్రెయిన్ క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్న నల్లగొండ మండలం దోమలపల్లిలోని నిరుపేద కుటుంబానికి చెందిన తుపాకి శంకర్ –పూజిత కుమార్తె హర్షితకు శనివారం వారి ఇంటికి వెళ్లిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. బాధితుడికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.

మునుగోడు: మండలంలోని జమస్థాన్‌పల్లికి చెందిన జినుకుల రాములు శనివారం అనారోగ్యంతో మృతి చెందగా అతని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సీనియర్ జర్నలిస్టు జాజుల స్వామిగౌడ్ రూ.5వేల ఆర్థికసాయం అందించారు. అంతకుముందు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట ఆ గ్రామ సర్పంచ్ పంతంగి పద్మస్వామి, ముంత మారేష్, ముంత లక్ష్మయ్య, జాజుల రవి, ముత్యాలు, మహేందర్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.